వనం నుంచి జనంలోకి..


రేగొండ: మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు


మొగుళ్లపల్లి: మొక్కులు చెల్లించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి


చిట్యాల: సమ్మక్కను తీసుకొస్తున్న పూజారులు

● కొలువుదీరిన సమ్మక్క

మొగుళ్లపల్లి: మండలంలోని ముల్కలపల్లి-మొగుళ్లపల్లి గ్రామాల మధ్యన మనిర్వహించే మినీ సమ్మక్క-సారలమ్మ జాతరలో భాగంగా గురువారం సమ్మక్క వనం నుంచి జనంలోకి వచ్చారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి కంకవనాన్ని గద్దెల పైకి తీసుకోచ్చారు. గోవిందరావుపేట మండలం ఇప్పలగూడెం గ్రామం నుంచి వచ్చిన పూజరులు సాంబరావు, గట్టయ్య బంగ్లాపల్లె రోడ్డు నుంచి సమ్మక్కను ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు చప్పుళ్లతో బాణాసంచా పేల్చుతూ శివసత్తుల పూనకాలతో గద్దెకు తీసుకోచ్చారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

తల్లుల చల్లని చూపు ప్రజలమీద ఉండాలని, మహాజతరకు వెళ్లలేని భక్తులు మినీ మేడరాల్లో అమ్మవార్లను దర్శించుకోవాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. మండలంలోని మొగుళ్లపల్లి-ముల్కలపల్లి గ్రామాల మధ్య నిర్వహిస్తున్న జాతరకు గురువారం వచ్చి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర విషయంలో అధికార పార్టీ నాయకులు రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు జెడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు చదువు అన్నారెడ్డి, రమేష్, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.


మొగుళ్లపల్లి: కంకవనాన్ని గద్దెలపైకి తీసుకొస్తున్న పూజారులు

భూపాలపల్లి రూరల్: మండలంలోని గుర్రంపేట, కమలాపూర్ గ్రామాల్లో మినీ మేడారం జాతరలు గురువారం సాయంత్రం బందోబస్తుల మధ్య సమ్మక్క గద్దెలపైకి వచ్చింది. గ్రామాల్లో శివసత్తుల పూనకాలతో జాతర ప్రాంగణాలు పులకరించి పోయాయి. గుర్రంపేట సమ్మక్క-సారలమ్మలకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి రమేష్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు చీరె సారెలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయాల కమిటీ సభ్యులతో పాటు పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

రేగొండ: మండలంలోని తిరుమలగిరి శివారులో నిర్వహిస్తున్న సమ్మక్క-సారలమ్మ జాతరలో గురువారం సమ్మక్క తల్లి గద్దెపైకి చేరింది. జెండా గుట్ట నుంచి డప్పు వాయిద్యాల నడుమ కోయ పూజారి సూరటి రాజు సమ్మక్కను గద్దె పైకి తీసుకుని వస్తుండగా దారి పొడవునా శివసత్తుల పూనకాలు, భక్తులు నృత్యాలు చేశారు. అనంతరం కోయ పూజారులు సమ్మక్కను గద్దె పైన ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే సత్యనారాయణరావు, మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి జాతరను సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.

చిట్యాల: మండలంలోని వెంచరామ శివారులో నిర్వహించే జాతరలో గురువారం పూరేడుగుట్ట వద్ద నుంచి సమ్మక్క తల్లిని పూజారులు గద్దెపై తీసుకువచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు.


కమలాపూర్‌లో సమ్మక్కను గద్దెపైకి తీసుకువస్తున్న పూజారులు


మొగుళ్లపల్లిలో..


రేగొండ: తలనీలాలు సమర్పిస్తున్న భక్తులు

జాతరలో పారిశుద్ధ్య పనులు



మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి-ముల్కలపల్లి గ్రామాల మధ్య జరిగే జాతర ప్రాంగంణంలో పారిశుద్ధ్య పనులను అధికారులు ముమ్మరంగా చేపడుతున్నారు. సిబ్బందితో ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తున్నారు. పారిశుద్ధ్య పనులను ఎంపీడీఓ జయశ్రీ, తహసీల్దార్ సునీత పరిశీలించారు.

ఇసుక డంపుల సీజ్

మొగుళ్లపల్లి: మండలంలోని ఇప్పలపల్లి గ్రామశివారులో అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులను స్థానికుల సమాచారం మేరకు గురువారం రెవెన్యూ అధికారులు గుర్తించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గుర్తు తెలియని వ్యక్తులు వాగుల నుంచి దాదాపు 13 ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా ఇతర ప్రాంతాలకు రవాణా చేసేందుకు ఇప్పలపల్లి గ్రామశివారులో డంపు చేశారు. వాటిని గుర్తించి పంచాయతీ కార్యదర్శి దివ్యకు అప్పగించి సీజ్ చేశామన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా వాగుల నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేసిన, రహస్య ప్రాంతాల్లో డంపు చేసిన రెవెన్యూ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని తహసీల్దార్ సునీత, ఆర్ఐ సురేందర్‌రెడ్డి హెచ్చరించారు.

పోలీసుల వాహన తనిఖీలు



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని అంతరాష్ట్ర వంతెన వద్ద ఎస్సై భవానిసేన్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. గురువారం తెలంగాణ, మహారాష్ట్రలకు వచ్చిపోయే వాహనాలు నిలిపి డ్రంక్ అండ్ డ్రైవ్‌ను బ్రీత్‌ఎనలైజర్‌తో పరీక్షలు చేశారు. మేడారం జాతరకు భక్తులు భారీగా తరలిపోతుండడంతో సరైన వాహన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు.

పరామర్శ

టేకుమట్ల: మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారెపెల్లి మల్లేష్ తండ్రి రాజయ్య ఇటీవల ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి పడటంతో తీవ్రంగా గాయలయ్యాయి. దీంతో అతడిని విముక్త చిరుతల కాక్షి రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్, రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్ మచ్చ దేవేందర్ గురువారం పరామర్శించారు. అనిల్, తదితరులు ఉన్నారు.

సన్మానం

టేకుమట్ల: తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మిని బీఆర్ఎస్ మండల నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసిసన్మానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, గుమ్మడవెల్లి ఎంపీటీసీ పింగిళి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బండెల నరేష్, కూర సురేందర్‌రెడ్డి ఉన్నారు.